గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక

# పల్లెసృజన

www.pallesrujana.org


## ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ











### రైతుల కోసం రైతుల

# ఇన్నోవేషన్లు


Contact :

**Creative Minds**

*Leading Innovation....*

**Plot No 77, Road No 3, Vayupuri,**
**Post Sainikpuri, Secunderabad -500094**
**Ph. : 040-27111959, 9652801700**

## మహిపాల్ కల్టివేటర్



సామాన్య రైతులకు అందుబాటులో వుండే ఈ "మహిపాల్ కల్టివేటర్" తో ఇక ప్రతి చిన్న రైతూ తన సేద్యాన్ని ఇతరులపై ఆధారపడకుండా చేసుకునే వీలుతో పాటు ఇతరులకు కిరాయికి అందిస్తూ ఉపాధి పొందవచ్చు. ఇప్పటికే దేశం మొత్తంమీద వెయ్యికి పైగా యంత్రాలు అమ్మబడినవి. ఒక హెక్టారు పొలాన్ని రెండున్నర గంటల్లో కేవలం మూడున్నర లీటర్ల డీజిల్‌తో సేద్యం చేయవచ్చు. వరుసల మధ్య 2 అడుగుల వెడల్పు కలిగిన ప్రత్తి, కంది, మిరప, చెఱకు లాంటి పంటలలో అంతర సేద్యాలకు మరియు అన్ని రకాల పండ్ల తోటల్లో కలుపు తీయటానికి అనువైనది. రైతు తన అవసరాన్ని బట్టి 4 మరియు 5 హార్స్ పవర్ శక్తి గల కల్టివేటర్లుగా లభిస్తుంది.

## స్కూటర్ ఇంజన్‌తో సేద్యానికి వీడర్



పెట్రోలు సహాయంతో నడిచే స్కూటర్ ఇంజన్‌తో చేయబడిన ఈ వీడర్ వెడల్పు 2 అడుగులు వుంటుంది. వీటి టైర్లలో గాలితో పాటు నీటిని నింపటం వల్ల పొలంలో యంత్రం ఎటువంటి కుదుపులు లేకుండా స్థిరంగా నడుస్తుంది. రైతు తనంతట తానే అవసరమైన మరమ్మత్తులు చేసుకోవచ్చు. అంతర సేద్యాలు, పండ్ల తోటల్లో చెట్లచుట్టూ కలుపు తీసుకోవడానికి అద్భుతంగా పని చేస్తుంది. ఇప్పటికే ఎంతోమంది రైతుల మన్ననలు పొందింది. ఎకరాకు ఒక లీటరు పెట్రోలు ఖర్చుతో రోజుకు 4 ఎకరాల పొలం దున్నుకోవచ్చు.

## వరిలో కలుపు తీసే పరికరాలు

వరిలో కలుపు, బెరుకులను తీసివేసేందుకు మనిషి బురద నీటిలో వంగి వాటిని పీకివేయాల్సి వుంటుంది. ఇలా చేయటం వలన ఎక్కువ అలుపు రావటంతో పని తక్కువగా జరుగుతుంది. ఈ పరికరాల వల్ల మనిషి ఎలాంటి అలుపు లేకుండా నిలబడే వాటిని సులభంగా తీసివేయవచ్చు.



## బహుళ ప్రయోజనాల విత్తనం గొర్రు



రైతులకు నానాటికీ పెరుగుతున్న కూలీల భారాన్ని తగ్గించే ఈ పరికరంతో విత్తనం వేయటం, ఎరువులు వేయటం, వేసిన విత్తన సాళ్ళను మూయటం (గుంటక) పనులను ఒకేసారి చేయవచ్చు. ఇద్దరు వ్యక్తులు లేదా ఒక జత ఎద్దులతో ఈ పరికరంతో దాదాపు అన్ని రకాల విత్తనాలు వేసుకోవచ్చు. విత్తనం ఖర్చు 80 శాతం వరకు మిగులుతుంది. దిగుబడి కూడా పెరుగుతుంది.

## బూమ్ స్ప్రేయర్

నేటి వ్యవసాయంలో కూలీల ఖర్చును తగ్గించేందుకు, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటకు పురుగు మందును స్ప్రే చేయటానికి అనువైన 'బూమ్ స్ప్రేయర్'. ఒక రైతు తయారు చేసిన ఈ స్ప్రేయర్ 60 అడుగుల వెడల్పులో, కేవలం ఐదు నిమిషాల్లో హెక్టార్ పొలంలో మందు పిచికారి చేస్తుంది. ఈ స్ప్రేయర్‌ను ట్రాక్టర్‌కు బిగించుట, విడదీయుట కూడా ఎంతో సులభం.



## సులభంగా నారు నాటే పరికరం క్విక్ ప్లాంటర్



నర్సరీనుంచి సేకరించిన మొక్కలు భూమిలో త్వరగా, ఒకే లోతులో నాటడానికి ఉపయోగ పడేదే "క్విక్ ప్లాంటర్". మల్చింగ్ పద్ధతిలో 30 మంది చేసే పనిని, మల్చింగ్ లేకుండా 20 మంది చేసే పనిని ఈ క్విక్ ప్లాంటర్‌ను వినియోగిస్తే ముగ్గురు మనుషులతో చేయవచ్చు. దీని వలన మొక్కలు పాడవకుండా బలంగా నాటబడి ఆరోగ్యంగా పెరుగుతాయి. ఈ పరికరం ప్రత్తి, టమోట, మిరప, వంకాయ లాంటి చిన్న మొక్కలు నాటడానికి అద్భుతంగా ఉపయోగ పడుతుంది.

## పేడతో కుండీలు, దుంగలు, పిడకలు






ఆవులు, గేదెల పెంపకం దారులు వాటి పేడతో హోమంలో ఉపయోగించే పిడకలు, నర్సరీలలో ఉపయోగించే పూల కుండీలు, శ్మశాన వాటికల్లో కట్రకు బదులుగా ఉపయోగించటానికి దుంగలు తయారు చేయటానికి పరికరాలు మావద్ద సిద్ధంగా ఉన్నాయి. ఆవు, గేదెలనుండి లభ్యమయ్యే పేడను ఉపయోగించుకొని ఈవిధమైన పేడ ఉత్పత్తులతో గ్రామాల్లో అదనపు ఆదాయం పొందవచ్చు. ఈ పరికరాలు ఇద్దరు వ్యక్తులు, అతి తక్కువ కరెంటుతో పని చేస్తాయి.

## 'నిమటోడ్స్' (నులిపురుగు) నివారణకు మూలికల మందు






జామ, నిమ్మ, వేరుశనగ, కూరగాయలు, పూలు వగైరా పైర్లను ఆశించే 'నిమటోడ్స్' (నులిపురుగులు) వల్ల చెట్లు చనిపోతాయి. అంతే కాక వేరుకుళ్ళు, బూజు తెగులు లాంటి వేరుకు సంబంధించిన అన్ని రకాల తెగుళ్ళవల్ల పంట నష్టం దారుణంగా వుంటుంది. ఎటువంటి రసాయనాలు లేని, వన మూలికలతో తయారైన ఈ శక్తివంతమైన మందు వాడితే దిగుబడి కూడా గణనీయంగా పెరుగుతుంది.


## సైకిలు నాగలి





సామాన్యుడి వాహనం సైకిల్‌తో సన్నకారు రైతులు ఎవ్వరిపై ఆధారపడకుండా తమ ఇష్టమొచ్చినపుడు సేద్యాన్ని స్వయంగా కష్టపడి చేసుకోవచ్చు. ఇది చిన్న కమతాల్లో కలుపు తీయటానికి, బోదెలు చేసుకోవటానికి వీలైన గొర్రు, గుంటక దీనితోపాటు సరఫరా చేయబడతాయి.






## మోటార్ సైకిల్ ట్రాలీ

రైతులు తమ ధాన్యాన్ని, ఇతర పంటలను, కూలీలను పొలం నుండి ఇంటి నుండి పొలానికి చేరవేసుకునేందుకు ఎద్దుల బడి అవసరం లేకుండా తమ మోటార్ సైకిల్‌కే ఏర్పాటు చేసుకునే ట్రాలీ. ఇది ప్రతి రైతుకు ఎంతో ఎంతో ఉపయుక్తమైనది, అత్యవసరమైనది.

## ‘హెచ్.ఆర్.ఎం.ఎన్.-99’ ఆపిల్ రకం



సాధారణంగా ‘ఆపిల్’ పండ్లు చల్లని వాతావరణ ప్రదేశాల్లోనే పండుతాయి. మన తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణంలో కూడా అనువుగా పెరిగే ఆపిల్ రకం ‘హెచ్.ఆర్.ఎం.ఎన్.-99’ . హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఒక సాధారణ రైతు అభివృద్ధి చేయడం జరిగింది. ఈ మొక్కలను నవంబర్, డిశంబర్, జనవరిలలో నాటుకోవచ్చు. రెండు సంవత్సరాల అనంతరం కాపుకు వస్తుంది.



## సంవత్సరంలో మూడుసార్లు కాపుకు వచ్చే మామిడి రకం


సంవత్సరంలో మూడుసార్లు కాపుకు వచ్చే ఈ మామిడి (సదా బహార్, జగదాంబ ఎన్-1 & ఎన్-2) మొక్కలను గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని రైతులు అభివృద్ధి చేశారు. ఇది మన తెలుగు రాష్ట్రాల్లో, మన వాతావరణంలో కూడా అనువుగా పెరుగుతున్నాయి. గత 2018 సంవత్సరంలో మన తెలుగు రాష్ట్రాల్లో 500 మొక్కలు ఇవ్వగా అవి విజయవంతంగా పెరుగుతున్నాయి. నాటిన 3వ సంవత్సరం నుండి కాపుకు వస్తాయి.

## సాధారణ రైతుకు అన్ని పనులు చేసిపెట్టే ‘చిన్న ట్రాక్టరు’

14.5 హార్స్‌పవర్‌లసామర్థ్యం కలిగిన 4 చక్రాల చిన్న ట్రాక్టరు. దీని వెడల్పు 33 అంగుళాలు మాత్రమే. టైర్లను తిరగేసి తగిలిస్తే వెడల్పు 28 అంగుళాలే వుంటుంది. అంటే అవసరం అయినంత మేర అంతర సేద్యాలకు ఎంతో ఉపయుక్తమైనది. ఇందులో హైడ్రాలిక్ సదుపాయం కూడా కలదు. పురుగు మందులను పిచికారి చేసుకోవచ్చు. దీనితోపాటు 5 నాగళ్ళ సెట్ ఇవ్వబడుతుంది. ట్రాలీ, రొటోవేటర్, స్ప్రేయర్ కావాలనుకుంటే అదనపు ఖర్చు చెల్లించాల్సి వుంటుంది. మిరప ఇతర కూరగాయల లాంటి పంటలలో పంట పెరిగిన తర్వాత కూడా అంతర సేద్యాలు చేయాలనుకుంటే ఇదే ట్రాక్టరుకు 3 అడుగుల వరకు ఎత్తును కూడా పెంచవచ్చు కానీ ఆ ఖర్చు అదనం.



## అశోక్ వీడర్



చిన్న, సన్నకారు రైతులకు అద్భుతమైన, ఎన్నో విధాలుగా పని చేసే చవకైన యంత్రం. దీనితో అంతర సేద్యాలు చేసుకోవచ్చు, పొలం వట్టి దుక్కులు చేసుకోవచ్చు, దీనితో ఇనుప చక్రాలతో పాటు మామూలు టైర్లు కూడా ఇస్తాడు, వాటిని కేవలం కొన్ని నిమిషాల్లో మార్చుకోవచ్చు. దీనితో పాటు ట్రాలీ తీసుకున్నట్లయితే ఇంటినుండి పొలానికి అవసరమైన ఎరువులు, విత్తనాల లాంటివి వేసుకుని ఎడ్ల బండిలా ఉపయోగించుకోవచ్చు. వ్యవసాయ రవాణా కూడా తక్కువ ఖరీదులో జరిగిపోతుంది. విత్తనాలు వేసుకోవచ్చు, పురుగు మందు పిచికారి చేసుకోవచ్చు. అంతర సేద్యాలు, పండ్ల తోటల్లో చెట్ల చుట్టూ కలుపు నివారణ చేసుకోవచ్చు. ఇలా రైతుకు దాదాపు ఎద్దుల సహాయంతో చేసుకునే పనులన్నీ చేసుకోవచ్చు. దీనితో పాటు 5 కొయ్యల గొర్రు, గుంటక బ్లేడు, విత్తనం వేయటానికి జడిగం ఉచితం. ట్రాలీ కావాలనుకున్న వారికి దాని ఖరీదు అదనం. ఈ ట్రాలీలు కూడా చిన్నవి, పెద్దవి రెండు రకాలుగా వుంటాయి.





## అడవి పందులను పారద్రోలే అలారం



చాలామంది రైతులకు అడవి పందుల నుండి ఎంతో పంట నష్టం జరుగుతోంది. అవా రాత్రి పగలు అనే తేడా లేకుండా పంటలను విపరీతంగా నాశనం చేస్తూ వుంటాయి. అటువంటి రైతుల నష్టాలను తీర్చడానికి, పంటలకు సులభమైన రక్షణ సాధనం ఈ 'అడవి పందులను పారద్రోలే అలారం'. దీన్ని పొలంలో ఏర్పాటు చేస్తే ప్రతి 5 లేదా 10నిమిషాలకు ఒకసారి చొప్పున రకరకాల శబ్దాలు చేస్తూ అడవి పందులు ఆ పొలం ప్రాంతాలకు రాకుండా నివారిస్తుంది.



## కొబ్బరి చెట్లను ఎక్కే పరికరం

కొబ్బరి చెట్లను ఎక్కడం అందరికీ చేతకాదు. దానికో ప్రత్యేక శిక్షణ, ధైర్యం కలిగిన వ్యక్తులు అవసరం. అందుకే ఎవ్వరైనా సరే చెట్టు ఎక్కేలా, ఎక్కిన తర్వాత అక్కడ కూర్చుని పనిచేసుకునేలా రూపొందించిన ఈ పరికరంతో కొబ్బరి చెట్లను సులభంగా ఎక్కి చెట్టుపైన వున్న పంటను దానిపైనే కూర్చుని కోసుకోవచ్చు.



## రూం ఎయిర్ క్లీనర్

ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకున్నా, గాలిలోని దుమ్ము, ధూళిలను అరికట్టకపోతే కూడా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. గదిలో మనం పీల్చే గాలిని శుభ్రం చేసేందుకు ఈ 'ఎయిర్ ఫిల్టర్'ను గదిలో ఒక మూల అమర్చితే చాలు, మొత్తం గదిలోని గాలిని శుభ్రం చేస్తుంది. ఆహ్లాదకరమైన గాలిని పీల్చుకుని ఆరోగ్యంగా జీవించవచ్చు.

## ముక్కు ఫిల్టర్



దుమ్ము, ధూళి పలు రకాల జబ్బులకు కారణం. ఈ చవకైన సాధనం ద్వారా మనం పీల్చే గాలిలోని దుమ్మును, ధూళిని అరికట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ముక్కుకు బట్ట కట్టుకోవాల్సిన అవసరం లేకుండా సునాయాసంగా ముక్కులో అమర్చుకోవచ్చు.



## ఆకు రసాలతో లోహాలు శుభ్రపరిచే ద్రవాలు

పూజ సామాగ్రి, దేవాలయాల్లో ఆభరణాలు, వెండి బంగారు నగలను శుభ్రపరిచేందుకు, గదులు శుభ్రపరిచేందుకు రసాయన క్లీనింగ్ లిక్విడ్‌ల వల్ల చర్మవ్యాధులు వచ్చే ప్రమాదముంది. పరిసరాల్లో లభించే ఆకుల రసాలతో తయారైన ఈ శుభ్రపరిచే ద్రవాలు. శరీరానికి ఎటువంటి హాని కలుగకుండా, సమర్థవంతంగా డబ్బును ఆదా చేస్తూ శుభ్రపరుచుకోవచ్చు.



## పంక్చర్ కాని మోటర్ సైకిల్ ట్యూబు

మోటార్ సైకిల్ పంచర్ కావటం వల్ల గ్రామీణుల ఇబ్బంది వర్ణనాతీతం. ఈ ఇబ్బందిని తగ్గించటానికి తయారు చేసిన ఒక వినూత్న ద్రవాన్ని నింపిన ట్యూబు మోటార్‌బైక్‌కు వేసుకుంటే, పంక్చర్ కాకుండా కనీసం మూడు సంవత్సరాల వరకు పని చేస్తుంది. హాయిగా మీ వాహనాన్ని నడుపుకుంటూ వెళ్ళవచ్చు.....!!!

## పోర్టబుల్ పంపుసెట్




వర్షాభావ పరిస్థితుల్లో నీటియెద్దడి నుండి పంటను కాపాడుకునేందుకు పొలాల్లో మొక్కలకు నీరు పోయటానికి, గృహ నిర్మాణాల్లో 'క్యూరింగ్' చేయటానికి, ఇతర అవసరాలకు ఎంతో అనువైనది ఈ పోర్టబుల్ పంపుసెట్. పెట్రోలు సహాయంతో పని చేస్తుంది. 50 అడుగుల లోతునుండి నీటిని లాగి, 500 అడుగుల దూరం సునాయాసంగా నీటిని తోడగలదు. తక్కువ బరువున్న ఈ పంపుసెట్ ఎక్కడికైనా తీసుకు వెళ్ళేందుకు ఎంతో అనువైనది.

## 360 డిగ్రీలు తిరిగే 'జంబో కూలర్'



పెద్ద పెద్ద మీటింగులు, పెళ్ళి మంటపాలు, కాన్ఫరెన్స్ హాల్‌లలో పదుల సంఖ్యలో ఫ్యాన్లు వేసుకోవాల్సిన అవసరం లేకుండా ఒకే కూలర్ గది మధ్యలో ఏర్పాటు చేసుకుంటే చాలు మొత్తం అందరికీ చల్లటి గాలిని అందించేది 'జంబో కూలర్'. ఇది 35, 90, 360 డిగ్రీలలో తిరిగుతుంది కాబట్టి గదికి ఒక్కటి వున్నా చాలు అందరూ చల్లగాలిని ఆస్వాదించవచ్చు. తక్కువ కరెంటు ఖర్చుతో ఎక్కువ సుఖాన్ని పొందవచ్చు.

## వికలాంగులు, వృద్ధులకు అనువైన మంచం



పక్షవాత రోగులు లేదా దీర్ఘకాలంగా మంచం పైనుండి లేవలేని స్థితిలో వున్న వారికి ఉపయోగ పడే మంచం మరియు కుర్చీల సహాయంతో ఈ మంచంపై భోజనం, ముఖం కడుక్కోవడం, మల-మూత్ర విసర్జన లాంటి పనులన్నీ అక్కడే కదలకుండా చేసుకునే సదుపాయాలు ఈ పరికరాల్లో వుంది.. వాష్ బేసిన్ సదుపాయం కూడా కలదు. ఈ మంచం, కుర్చీలను ఉపయోగించటం వలన సహాయకులకు కూడా చాలా శ్రమ తగ్గుతుంది.

## కరెంటు స్తంభాలు ఎక్కడానికి చెప్పులు



కరెంటు స్తంభాలను ఎక్కడం చాలా నైపుణ్యంతో కూడిన పని. ఒకవేళ ఎలాగైనా స్తంభాన్నెక్కినా, అక్కడ పని చేయటం చాలా కష్టం. ఒక్కోసారి అక్కడినుంచి జారి క్రింద పడి వికలాంగులైనవారు, మరణించిన వారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి వారి ప్రాణాలను రక్షించేందుకు తయారు చేసినవే ఈ 'స్తంభాలను ఎక్కేచెప్పులు'. వీటి సహాయంతో స్తంభాలను సులభంగా ఎక్కడమే కాదు, అక్కడ ఎంతసేపైనా నిలబడి పని చేసుకోవచ్చు.

## జొన్న రొట్టెలు, చపాతీలు చేసే యంత్రాలు



ఇవి మూడు మాడళ్ళలో లభిస్తాయి. పని సామర్థ్యతను బట్టి, అనుకూలతను బట్టి మీకు కావలసిన మాడల్‌ను ఎన్నుకోవచ్చు. ❀ స్టెయిన్‌లెస్ స్టీలు బాడీ ❀ యంత్రం బరువు మాడల్‌ను బట్టి 12 నుండి 70 కిలోల వరకు బరువుంటాయి. ❀ విద్యుత్తు వినియోగం 'సింగల్ ఫేస్', 8-10 గంటలకు ఒక యూనిట్. ❀ తయారీ సామర్థ్యం మాడల్‌ను బట్టి 30 నుండి 500 వరకు రొట్టెలు/ గంటకు ❀ రొట్టె మందం అవసరాన్ని బట్టి మార్చుకోవచ్చు ❀ ప్లేటు సైజు 9-10 అంగుళాలు ❀ యంత్రం బరువు మాడల్‌ను బట్టి 15-70 కిలోలు ❀ ఒక సంవత్సరం వారంటీ.

# రైతులకోసం రైతులు కనిపెట్టిన సేంద్రియ క్రిమి సంహారక మందులు

## తులసి

పంటల ఎదుగుదలకు,
వైరస్ నివారణకు
సేంద్రియ మందు




## పర్‌ఫెక్ట్

వరిలో సుడిదోమ
పత్తి, మిరప, ఇతర కూరగాయ
పంటలను ఆశించే రసం పీల్చే పురుగు,
తెల్లదోమ, పచ్చదోమ, పిండినల్లి
మొదలైన వాటిని
సమర్థవంతంగా నివారిస్తుంది




## సృష్టి కృషక్

పంటల
ఎదుగుదలకు,
ఆకుముడత తెగులు
నివారణకు
సేంద్రియ మందు




## టమోట నిల్వ చేసే సహజ ద్రావణం

టమోట రైతులు ఒక్కోసారి ధర లేకపోవటం వల్ల నష్టపోతూ వాటిని పారవేస్తూ వుంటారు. సుమారు నెల రోజుల వరకు టమోట నిలువ చేసే ఆకుల రసాలతో తయారు చేయబడిన ఈ సహజ ద్రావణం రైతుల నష్టాలను అరికడుతుంది. ఇందులో ఎటువంటి రసాయనాలు లేవు. రైతులు దీన్ని సునాయాసంగా ఉపయోగించుకొని సాధారణ గది ఉష్ణోగ్రతలో తమోట పండ్లు పాడు కాకుండా కాపాడుకోవచ్చు.





## 'పొదుగువాపు' వ్యాధి మందు

ఆవులు, గేదెలలో 'పొదుగు వాపు వ్యాధి' సాధారణంగా వస్తూ వుంటుంది. అలాంటి సమయంలో వాటి సిరల్లోనుంచి చీము కారుతూ పొదుగు నొప్పి కారణంగా పశువు చాలా ఇబ్బంది పడుతూ వుంటుంది. ఈ వ్యాధికి ఇంగ్లీషు మందులో 20 శాతం వరకు మాత్రమే ఫలితం వుంటుంది అని పశువైద్యులే అంటున్నారు. సరియైన చికిత్స లేదు అనుకున్న ఈ వ్యాధికి అద్భుతమైన మూలికా వైద్యం మందు వంద శాతం పని చేస్తుంది. వేలాది మంది రైతులు దీన్ని ఉపయోగించి తమ పశువులకు ఉపశమనం కలిగించారు.

## శ్రీతైలం

ప్రకృతిలో లభించే మూలికలతో తయారు చేయబడిన "కండరాలు, కీళ్ళ నొప్పులు, గాయాలు, దోమల నివారణ" అన్నిటికీ పనిచేసే ఒకే ఒక్క అద్భుత ఔషధం. శరీరంలోని అన్ని రకాల నొప్పులు, చర్మ వ్యాధులు, కాలిన గాయాలు, పుండ్లకు ప్రత్యేకించి మధుమేహం (షుగర్) రోగులకు ఏర్పడే పుండ్లను కూడా ఇది సమర్థవంతంగా తగ్గిస్తుంది. దోమల నివారిణిగా కూడా పని చేస్తుంది.



శ్రీతైలం వాడక ముందు చక్కెర వ్యాధి గల ఒక వ్యక్తి కి అయిన గాయం




శ్రీతైలం వాడిన మూడు వారాల తర్వాత గాయంలో మార్పు



## వంట పాత్రలు శుభ్రం చేసే యంత్రం

మధ్య తరగతి వారికి అందుబాటులో లభించే ఈ వంట పాత్రలు తోమే యంత్రం ఉపయోగించటం వల్ల పాత్రలు సునాయాసంగా శుభ్రమవటమే కాక నీరు, సబ్బు, సమయం కూడా ఆదా అవుతాయి.



రిచా-2000 కంది



బల్వాన్ ఉల్లి విత్తనం



ఫుడ్ ప్రాసెసర్



పాలు పితికే యంత్రం



సోలార్ మొబైల్ ఛార్జర్



కరెంటు అవసరం లేని వాటర్ కూలర్



డ్రిప్ పైపును చుట్టుకునే పరికరం



కిటికీలో అమర్చుకునే ఎయిర్ కూలర్

**ఇవే కాదు**

## మరెన్నో రైతులకు, సమాజానికి అవసరమైన ఇన్నోవేషన్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి.

**పై పరికరాలు కావలసిన వారు అకౌంట్ నెం.**

Creative Minds, A/c No: 510101006285094, Ifscode : CORP0000640
Corporation Bank, Sainikpuri Branch, Secunderabad **లో డబ్బు జమ చేసి పొంద గలరు.**


For further queries Please contact


**Mr. B Subhash Chander,** AGM, Creative Minds
77, Vayupuri, Sainikpuri Post, Secunderabad 500094. T.S.
E-mails : creativemindsap@gmail.com, boddu.subhash4@gmail.com
**Phones : 9652801700, 040-27111959**


---


# పల్లెసృజన ద్వైమాసిక పత్రిక


## గత 15 సంవత్సరాలుగా నిరంతరాయంగా కేవలం ఇన్నోవేషన్ల వివరాలను సమాజానికి అందిస్తున్న ఏకైక తెలుగు ద్వైమాసిక పత్రిక














**పల్లెసృజన చందాదారులు కండి, పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి. చందాదారులుగా చేరాలనుకున్నవారు ఈ క్రింది చిరునామాకు మీ యం.ఓ.లు పంపండి. మీ చిరునామా స్పష్టంగా వ్రాయటం మరవకండి.**

**చందా వివరాలు**

| వివరములు | వ్యక్తిగతం | సంస్థ/లైబ్రరీ |
|---|---|---|
| రెండు సంవత్సరాలకి | 400/- | 1,600/- |
| ఐదు సంవత్సరాలకి | 1,000/- | 4,000/- |

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ - 500 094. ఫోన్ : 040-27111959, సెల్ : 8125799904, 9866 00 1678
E-mail : president@pallesrujana.org Visit us : www.pallesrujana.org
లేదా నేరుగా ఈ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయండి.
మీ చిరునామాను స్పష్టంగా మాకు వ్రాసి పంపండి లేదా యస్.యం.యస్. లేదా ఇ-మెయిల్ చేయండి.
M/s Pallesrujana, Syndicate Bank, Sainikpuri, Secunderabad.
SB A/c No. 30232200019150, IFS Code : SYNB0003023

లేదా 'ఫోన్ పే' చెయ్యాలనుకున్న వారు 9866 00 1678 నెంబరుకు పంపి మీ చిరునామా ఎస్ఎంఎస్ లేదా వాట్స్‌యాప్‌లో పంపండి.